TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 121 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.25.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




"శ్రీ కృష్ణ, కార్తికేయ,దత్తాత్రేయ,హనుమాన్ విగ్రహా ప్రతిష్టాపన మహెూత్సవం
" తేదీ నవంబర్ 24,25,26, శ్రీ కిషన్ మహారాజ్ శ్రీ నవశక్తి దుర్గామాత మందిరం ఆదిలాబాద్

# మూడ్రోజుల్లో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్




కొడంగల్ :అమృత్ తెలంగాణ: సర్పంచ్ ఎన్నికలకు రెండు, మూడ్రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందనే సమాచారం ఉన్నదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో బడి, గుడి, తాగడానికి మంచినీరు, ఇందిరమ్మ ఇండ్లు సహా స్థానిక సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించేవారినే సర్పంచులుగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి నిరోధకులను ఎన్నికల్లో ఓడించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమైందని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా సర్పంచ్‌లే కీలకమనీ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారే వారధులుగా నిలుస్తారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గాన్ని 2034 నాటికి పర్యటక కేంద్రంగా మార్చుకుందామన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరితో కలిసి సీఎం పర్యటించారు. కొడంగల్ నియోజకవర్గంలో రూ.103 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డలు సంతోషంగా, ప్రశాంతంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆ విశ్వాసంతోనే వారిని ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం విద్య, ఇరిగేషన్ రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నదనీ, దానికి కొడంగల్‌ను ప్రయోగశాలగా ఎంచుకున్నామని తెలిపారు. విద్యారంగంలో దేశానికి నోయిడా ఎలానో, తెలంగాణకు కొడంగల్‌ను కూడా అలా తీర్చిదిద్ది, ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

నియోజవర్గానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి చదువుకునే విధంగా మారుస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనీ, కోటి మంది ఆడపడుచులకు ప్రభుత్వ కానుకగా చీరలు అందజేస్తున్నామన్నారు. మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకోవడం, ఆర్టీసీలో అద్దె బస్సులు నడిపించే విధంగా వెయ్యి మంది మహిళలను ప్రోత్సహించామని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక, విద్యా రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా కృషి చేస్తున్నామనీ, పాఠశాల విద్యార్థులు ఆకలితో కడుపు మాడ్చుకోవద్దనే ఉద్దేశంతో అక్షయపాత్ర వాళ్లతో మాట్లాడి నియోజకవర్గంలో దాదాపు 312 పాఠశాలల్లో 28 వేలమంది విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కొడంగల్‌కు మెడికల్ కళాశాల, వెటర్నరీ కళాశాల, పారామెడికల్ కళాశాల, ఫిజియోథెరపీ, ఇంజనీరింగ్ కళాశాల, ఐటీఐ, జూనియర్, డిగ్రీ, సైనిక్‌స్కూల్‌ను తీసుకొచ్చామన్నారు. కొడంగల్–నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభిస్తున్నామనీ, రేపటి మంత్రివర్గంలో ఆమోదం పొందగానే మూడు నెలల కాలంలో పనులు ముమ్మరంగా కొనసాగుతాయన్నారు. లగచర్లకు అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులు తీసుకువచ్చి లగచర్ల పారిశ్రామిక వాడను ప్రారంభించుకుంటామని చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే రైలు రావాలని, వికారాబాద్–కృష్ణా రైల్వే లైన్ తీసుకువచ్చి త్వరలోనే కొడంగల్‌లో రైలు కూత వినిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలసి రూ.5.83 కోట్లతో 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, రూ. 5.01 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణం, రూ. 3 కోట్లతో 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, రూ. 3.65 కోట్లతో బంజారా భవన్ కోసం అదనపు సౌకర్యాలు (కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణ), రూ.కోటితో కొడంగల్‌లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌కు శంకుస్థాపన, రూ. 1.30 కోట్లతో అగ్నిమాపక కేంద్రం నిర్మాణం.రూ. 1.40 కోట్లతో కొడంగల్‌లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రూ. 4.91 కోట్లతో కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, రూ. 4.45 కోట్లతో సీసీరోడ్లు, భూగర్భ డ్రయినేజీల నిర్మాణం, రూ. 2.95 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభం, రూ.60 కోట్లతో కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ, రూ. 5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం, రూ. 4.50 కోట్లతో కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో కొత్త అభివృద్ధి పనులు చేపట్టేందుకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తున్న హరే కృష్ణ ఫౌండేషన్ కిచెన్ షెడ్‌కు భూమి పూజ చేశారు.

లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

మైనార్టీ శాఖ ద్వారా వికారాబాద్, నారాయణపేట జిల్లాలోని 625 మంది లబ్దిదారులకు పౌల్ట్రీ, గొర్రెల ఫామ్ ఏర్పాటు నిమిత్తం ఆర్థిక సాయం చెక్కులను ముఖ్యమంత్రి అందజేశారు. మహిళాశక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న ఆర్టీసీ బస్సును ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల సభ్యులకు రూ.300 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును సీఎం అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్లు రాజేశ్వర్‌రెడ్డి, విజయకుమార్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, అక్షయ పాత్ర ఫౌండేషన్ చైర్మెన్ సత్యగౌడ, చంద్రప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేటలో ఎకరం రూ.137.25 కోట్లు



హైదరాబాద్ (హెచ్‌ఎమ్‌డీఏ) : హెచ్‌ఎమ్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టిన నియోపోలీస్ ఈ– ఆక్షన్‌కు భారీ స్పందన వచ్చింది. అధికారులు సైతం ఊహించని విధంగా ఎకరం రూ.137. 25కోట్లు పలికింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మొదటి దశలో భాగంగా మొత్తం రెండు పాట్లు.. 10.30 ఎకరాలకు వేలం నిర్వహించారు.

ప్లాట్ 17లో 4.59 ఎకరాలు, ప్లాట్ 18లో 5.31 ఎకరాలను ఈ ఆక్షన్‌లో పెట్టారు. ఈ వేలంలో 10 ప్రముఖ కంపెనీలు పోటీ పడ్డాయి. ఇందులో ఒక ఎకరం రూ.137.25కోట్లు పలికింది. మొత్తం రెండు పాట్లు 10.30 ఎకరాలకుగాను ప్రభుత్వానికి రూ.1,356 కోట్ల ఆదాయం వచ్చింది. గతంతో పోల్చి చూస్తే 87శాతం పెరిగింది. 2023లో జరిగిన నియోపోలీస్ ఆక్షన్లలో సగటు ధర ఎకరాకు సుమారు రూ.73 కోట్లు పలికింది. ఈ సారి ఎకరం రూ.137.25కోట్లు పలికింది. ప్లాట్ 18ని ఎమ్‌ఎస్‌ఎన్ అర్బన్ వెంచర్స్ సొంతం చేసుకోగా, ప్లాట్ 17ను వజ్రా హౌసింగ్ ప్రాజెక్ట్స్ సొంతం చేసుకుంది. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 2గంటల వరకు జరగాల్సిన వేలం.. పోటీ ఎక్కువగా ఉండటంతో సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది.

# సీజేఐ జస్టిస్ సూర్యకాంత్




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశ 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణం చేయించారు. అంతకుముందు సీజేఐగా విధులు నిర్వహించిన బీఆర్ గవాయ్ ఆదివారం ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9 వరకూ సూర్యకాంత్ ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హర్యానా వాసిగా ఆయన నిలిచారు. మరోపక్క బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ 17 కేసులను విచారించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అలాగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, పియూష్ గోయల్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్రపతి భవన్‌ను వీడిన మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్టు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా ఉద్యోగ విరమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు తాము ఉంటున్న అధికారిక నివాసాలను, సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది. అందులో భాగంగానే జస్టిస్ గవాయ్ కారును సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలివెళ్లినట్టు తెలుస్తోంది. అయితే జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆ కారును అక్కడే వదిలివేయడం గమనార్హం.

# బాలీవుడ్ హీమ్యాన్ ధర్మేంద్ర ఇకలేరు




అత్యద్భుతమైన నటనతో ఆరున్నర దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ యాక్షన్ హీరో, అభిమానులు ముద్దుగా పిలుచుకునే బాలీవుడ్ హీమ్యాన్ ధర్మేంద్ర (89) ఇకలేరు.

శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న ధర్మేంద్ర అక్టోబర్ 31న ముంబయిలోని బ్రీచ్ క్యాండీ అస్పత్రిలో చికిత్స కోసం జాయిన్ అయ్యారు. అప్పట్నుంచి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ సోమవారం పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు.

తమ అభిమాన నటుడు ఇకలేరనే విషయాన్ని ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక ఆయనతో నటించిన దిగ్గజ నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం ధర్మేంద్రతో తమకి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని, కన్నీటి పర్యంతమవుతున్నారు.

రొమాంటిక్ హీరోగా, యాక్షన్ హీరోగా, బాలీవుడ్ హీ మ్యాన్‌గా వెండితెరపై తనదైన ముద్ర వేసిన ధర్మేంద్ర అసలు పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్.

పంజాబ్‌లోని లుథియానా జిల్లా నస్రాలీ గ్రామంలో 1935 డిసెం బర్ 8న జన్మించిన ఆయనకు చిన్నప్పట్నుంచే నటనపై ఆసక్తి ఉండేది.

హ్యాండ్‌సమ్ మ్యాన్‌గా ఫిల్మ్‌ఫేర్ మ్యాగజైన్ కవర్‌పేజీ ఫొటోషూట్‌లతో పలు అవార్డులు అందుకున్న ధర్మేంద్ర 1960లో అర్జున్ హింగోరని నిర్మించిన రొమాంటిక్ డ్రామా 'దిల్ భీ తేరా హమ్ భీ తేరా' చిత్రంతో సినీ ప్రస్థానాన్ని ఆరంభించారు.

అయితే ఈ సినిమా అనుకున్నంత విజయాన్ని సాధించ లేకపోవడంతో ధర్మేంద్ర ఎవరో ప్రేక్షకులకు అంతక తెలియలేదు. తరువాత రమేష్ సైగల్ 'షోలా ఔర్ షబ్నమ్', మోహన్ కుమార్ 'అన్‌పఢ్', బిమల్ రారు 'బందినీ' వంటి తదితర చిత్రాలు వరుస విజయాలుగా నిలిచి, ధర్మేంద్రని అందరూ గుర్తించేలా చేశాయి. వీటిల్లో 'బందినీ' జాతీయ ఉత్తమ హిందీ చిత్రంగా జాతీయ అవార్డుని కైవసం చేసుకుంది. 1964లో సైరాభానుతో కలిసి నటించిన 'ఆయే మిలన్ కి బేలా' సినిమా ఘన విజయం సాధించడంతో కెరీర్ పరంగా ధర్మేంద్ర ఇక వెనుదిరిగి చూడలేదు. అంతేకాదు ఇందులో ఆయన పోషించిన పాత్రకి జాతీయ ఉత్తమ సహాయ నటుడిగా జాతీయ పురస్కారాన్ని పొందారు.'హక్వీత్, ఖాజల్, ఫూల్ ఔర్ పత్తర్, మమతా, దేవర్, అనుపమ, షికార్, ఆంఖేన్, ఇజ్జత్, ఆయా సావన్ జూమ్ కే, యకీన్, ప్యార్ హై ప్యార్, అద్మీ ఔర్ ఇన్సాన్ తదితర చిత్రాలతో ధర్మేంద్ర రొమాంటిక్, యాక్షన్ హీరోగా తనదైన ముద్ర వేశారు.

హృషికేశ్ ముఖర్జీ తెరకెక్కించిన సోషల్ డ్రామా 'సత్యకామ్' కూడా జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో జాతీయ ఉత్తమ హిందీ చిత్రంగా నిలిచింది. 1970లో హేమామాలినితో నటించిన నాలుగు చిత్రాలు సూపర్ సక్సెస్‌తో సాధించడంతో వీరిద్దరి జోడీ హిట్ పెయిర్‌గా నిలిచారు.

'జీవన్ మృత్యు', 'తుమ్ హసీన్ మై జవాన్', 'షరాఫత్' తదితర చిత్రాలు వరుస విజయాల్ని సాధించడంతో ధర్మేంద్ర పాపులారిటీ మరింతగా పెరిగింది. ఈ క్రమంలో ఆయన నటించిన 'జుగ్ను' చిత్రాన్ని తెలుగు, తమిళంలో 'గురు' చిత్రంగా రీమేక్ చేశారు. 'చుప్కే చుప్కే'లో తొలిసారి అమితాబ్ బచ్చన్‌తో కలిసి నటిం చారు. ఈ సినిమా బాక్సాఫీస్ హిట్‌ని సాధిస్తే, వీరిద్దరి కాంబినేషన్‌లో రమేష్ సిప్పి తెరకెక్కించిన యాక్షన్ సినిమా 'షోలే' ఓ ప్రభంజనం సృష్టించింది. ఒకే ఏడాది ఏడు హిట్ సినిమాల్లో నటించిన ఏకైక హీరోగా ధర్మేంద్ర సినీ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు. 1998 నుంచి 2025 వరకు పలు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానూ అలరించారు. హిందీతోపాటు బెంగాలీ, పంజాబీ చిత్రాల్లోనూ నటించారు. ద్దాదాపు 300కి పైగా చిత్రాల్లో నటించారు.

1983లో విజేత పేరుతో ఓ నిర్మాణ సంస్థను స్థాపించి తొలి చిత్రం 'బేతాబ్'తో పెద్ద కొడుకు సన్నీ డియోల్‌ని హీరోగా ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ సినిమా మంచి విజయం సాధించింది. తరువాత తన కొడుకుతోనే తీసిన యాక్షన్ సినిమా 'ఘాయల్' సినిమా సైతం ఘన విజయాన్ని సాధించింది. అంతేకాకుండా ఆ ఏడాది బెస్ట్ పాపులర్ సినిమాగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. ఇక తన రెండో తనయుడు బాబీ డియోల్‌ని వెండితెరకు హీరోగా పరిచయం చేస్తూ నిర్మించిన 'బర్సాత్' చిత్రం సైతం మంచి విజయాన్ని సాధించింది.

ధర్మేంద్ర 1954లో ప్రకాష్‌కౌర్‌ని వివాహం చేసుకున్నారు. వీరికి సన్నీడియోల్, బాబీ డియోల్ సంతానం. ఆమె మరణానంతరం హేమామాలిని పెళ్ళి చేసుకున్నారు. వీరికి ఈషాడియోల్, ఆహానా డియోల్ సంతానం. భారతీయ సినిమా పరిశ్రమకు ధర్మేంద్ర చేసిన సేవలకుగాను కేంద్రప్రభుత్వం 2012లో ప్రతిష్టాత్మక 'పద్మభూషణ్' పురస్కారంతో గౌరవించింది.

నటుడిగా, నిర్మాతగానే కాకుండా ప్రజా నాయకుడిగా రాజకీయాల్లోనూ ధర్మేంద్ర రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజాపా ఎంపీగా గెలుపొందారు. ధర్మేంద్ర నటించిన చివరి చిత్రం 'ఇక్కీస్' త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఒక శకం ముగిసింది..

లెజండరీ నటుడు ధర్మేంద్ర పార్దీవ దేహాన్ని ముంబయిలోని విల్లే పార్లే శ్మశానవాటికకి తరలించారు. కడసారి తమ అభిమాన నటుడిని చూసేందుకు భారీ స్థాయిలో అభి మానులు తరలి వచ్చారు. అలాగే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం ధర్మేంద్ర భౌతికకాయాన్ని సందర్శించి, ఘననివాళి అర్పించారు.'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనలతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. చిత్ర పరిశ్రమకు తీరని లోటు' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు.దిగ్గజ నటుడు ధర్మేంద్ర మరణం తీవ్ర బాధాకరం. బహుముఖ ప్రజ్ఞాశాలి, విశిష్ట నటుడిని కోల్పోవడం చిత్ర పరిశ్రమకు తీరని లోటు. %–% తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిధర్మేంద్ర మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించింది. దిగ్గజ నటుడు, తన అద్భుతమైన నటనతో లక్షల మంది హృదయాలను గెలుచుకున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన కృషి తరతరాలు గుర్తుండిపోతుంది.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

ధర్మేంద్ర ఒక దిగ్గజ నటుడు మాత్రమే కాదు, సహృదయం కలిగిన వ్యక్తి. ఆయనను కలిసిన ప్రతిసారీ ఎంతో అప్యాయతతో పలకరించేవారు. మా మధ్య జరిగిన సంభాషణలు, జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోను. %–% చిరంజీవి

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన, కార్మికుల ప్రమాద బీమా పెంపు సమాచార గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేదల గృహ కల నిజం

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి జూపల్లి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ అర్బన్ మండలం అనుకుంట గ్రామంలో లబ్ధిదారులు బాస గంగమ్మ, ఆమె భర్త రమేష్‌కు కేటాయించిన ఇందిరమ్మ ఇల్లును సోమవారం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు సంప్రదాయ పద్దతిలో దప్పులతో స్వాగతం పలికారు. అలాగే లబ్ధిదారులను మంత్రి పట్టు వస్త్రాలతో సత్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గృహం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇండ్లు నిర్మించి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరా గాంధీ కాలం నుంచే పేదల గృహ హక్కుల కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. ఈ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇండ్లు నిర్మించని అర్హులకు బ్యాంకులు, శ్రీనిధి, మహిళా సంఘాల (SHGs) ద్వారా సులభ రుణాలు అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఆదిలాబాద్ లో ఏర్‌పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ప్రకటించారు. గ్రామంలో రోడ్లు, వైకుంఠధామం, ఇతర ప్రజా అవసరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. ఇటీవలి వరదలతో నష్టపోయిన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి త్వరితగతిన సహాయం అందేలా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, ఐటిడిఏ పీవో యువరాజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుతుంది

## రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.



మంత్రి జూపల్లి కృష్ణారావుకు భూక్య అందిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



పిల్లలతో భోజనం చేస్తున్నా మంత్రి జూపల్లి కృష్ణారావు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ల ద్వారా విద్యార్థులకు ప్రయోగాత్మక విద్య అందుతుందని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని బాలికల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాలలో 13.50 లక్షల వ్యయంతో నెలకొల్పిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ను మంత్రి జూపల్లి, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి ప్రారంభించారు. విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ప్రారంభించిన మంత్రి, ల్యాబ్ లోని పరికరాలను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు పెంపుదల కొరకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలల ద్వారా విద్యార్థుల పరిజ్ఞానం పెంపొందడమే కాకుండా, వారిలో విజ్ఞాన శాస్త్రం పై జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న కుతూహలం పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ ల్యాబ్ ను చక్కగా ఉపయోగి, వారి పరిజ్ఞానం పెరిగేలా బోధనలు జరపాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ల్యాబ్ లో పొందుపరిచిన పరికరాల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్యను విద్యార్థులకు అందించేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతుందని అన్నారు.

**విద్యార్థులకు పరిజ్ఞానం అందించేందుకే విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల ఏర్పాటు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

విద్యార్థులకు సైన్సు పట్ల పరిజ్ఞానం పెంపొందేలా విద్యాబోధన అందాల అన్న ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను నెలకొల్పుతున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్న తపన అలవరుతోందని వివరించారు. అంతకుముందు, 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పాఠశాలకు సంబంధించి, పలు మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తులకు సంబంధించిన పనులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే కలెక్టర్, తదితరులు భోజనం చేశారు ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి అధికారులు విద్యార్థులు పుష్పగుచ్చాలను ఇచ్చి, ఎన్ సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీవో సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు తెలిపారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సోమవారం బోథ్ పరిచయ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండరు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని వివరించారు. కోటీ మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని, మహిళలను ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకుల యాజమాన్యం, సోలార్ ప్లాంట్లు, RTC బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా పర్యవేక్షణ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. సామాజిక చెడు అలవాట్లు, అధిక అప్పులు, కార్పొరేట్ పాఠశాలలు, ఆసుపత్రుల ఖర్చులు, పెండ్లిళ్లలో ఆడంబరాలు ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు అలవాటు చేసుకోండి, ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందండని మహిళలకు సూచించారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి 22 వేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు SHG రుణాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నాగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీవో స్రవంతి, డీఆర్‌డీఓ రవీందర్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం అందించిన సామాజికవేత్త ముడుపు మౌనిష్ రెడ్డి





తలమడుగు మండలం డోర్లి గ్రామానికి చెందిన జలారపు లింగన్న అనే యువరైతు ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిది నిరుపేద కుటుంబం కావడం తో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తలమడుగు మండలం డోర్లి గ్రామానికి చెందిన జలారపు లింగన్న అనే యువరైతు ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నిరుపేద కుటుంబం కావడం తో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి. వారి వెంట తదితరులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ స్వప్నం: రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ స్వప్నమని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి బైంసాలోని శ్రీ గౌరీ శంకర్ ఫంక్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి పాల్గొన్నారు.

**ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.**

ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవం నిలబెట్టాలన్న ఉద్దేశంతో, 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరుతో ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలు పరుస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, వంటి ఎన్నో పథకాల ద్వారా ప్రజల అభివృద్ధి సహకారం అవుతుందని అన్నారు. మహిళలకు అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తుందని వివరించారు. మున్ముందు లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యవంతంగా జరగాలి: ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్.**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నాణ్యవంతంగా చేపట్టాలని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దళారుల పాత్ర ఏమాత్రం ఉండకూడదని చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించాలని వివరించారు. అర్హులైన మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని ఎంపీ తెలిపారు.

**జిల్లా మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు అన్నిట్లో ఉత్తమ స్థానంలో నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లాలో దాదాపు 8వేల మంది మహిళా సంఘాల సభ్యురాళ్లకు రుణాలు అందించామని తెలిపారు. జిల్లాకు చెందిన గణపతి సమాఖ్యకు జాతీయస్థాయిలో ఉత్తమ మహిళా సంఘ అవార్డు లభించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

**మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

మహిళల అభివృద్ధి ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మహిళలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచాలన్న ఉద్దేశంతో 'మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి' పేరు మీద ఇందిరా మహిళా శక్తి చీరలను పంచుతున్నామని అన్నారు. మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల కే కాకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఈ చీరను అందిస్తామని వివరించారు.

**కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం: ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఉన్నతి సహకారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలందరూ ప్రభుత్వాలు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాలతో పాటు, 8 కోట్ల 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఈ వేదిక మీదు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామని, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ఫలితాలపై నేతల స్పందన

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి నవంబర్ 23.అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలో కొత్తగా ప్రకటించిన రిజర్వేషన్ల పట్టికలో నర్సాపూర్ జి మేజర్ గ్రామ పంచాయతీ అన్‌రిజర్వ్‌డ్ (UR) కావడంతో, ముస్లిం నాయకుడు రహమత్ అలీ సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు, చాక్ పల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో, మాజీ వైస్ ఎం.పి.పి. మ్యాదరి లక్ష్మీ స్పందించారు. ఆమె డా. బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాలతో మళ్లీ సర్పంచ్‌గా పోటీ చేసి ప్రజలకు సేవ చేస్తానని ప్రకటించారు. గత అనుభవం: మ్యాదరి లక్ష్మీ గతంలో సర్పంచ్‌గా ఓడిపోయినా, చాక్‌పల్లి గ్రామ ఎం.పి.టి.సిగా గెలిచి, ఐదేళ్లు వైస్ ఎం.పి.పి.గా సేవలు అందించానని గుర్తు చేశారు.

# మానవ హక్కుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ..

భువనగిరి : అంతర్జాతీయ మహిళల బాలికలపై జరిగే హింసకు వ్యతిరేక దినోత్సవాలు, థీమ్" మహిళలపై బాలికలపై డిజిటల్ హింసను అంతం చేయడానికి ఏకం కావాలనే" నేపథ్యం సార్పు సంస్థ , 16 రోజుల కార్యక్రమాన్ని 25 నవంబర్ నుండి డిసెంబర్ 10 వరకు చైతన్య కార్యక్రమాలు గ్రామాలలో చేపట్టడం జరుగుతుంది. ముఖ్యంగా డిసెంబర్ 10 వ అనేది మానవ హక్కుల దినోత్సవం దీనికి సంబంధించి పోస్టర్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ లో భాస్కర రావు , వీరారెడ్డి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడిని సన్మానిస్తున్న మాజీ మంత్రి అలోల ఇంద్రకరణ్ రెడ్డి

## ఆదిలాబాద్ పట్టణం కైలాష్‌నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన దివ్యాంగుల సంఘ భవనాన్ని రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనాన్ని పరిశీలించారు.


పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు


రిబ్బన్ కట్ చేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపట్టి దివ్యాంగులకు విద్య, ఉపాధి, స్వయం సమర్థతలో అవకాశాలు పెంపొందిస్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా నిర్మించిన సంఘ భవనం దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, సమావేశాలు, శిక్షణలకు వినియోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక దివ్యాంగుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ భవనం నిర్మాణం చేపట్టిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ (డీసీసీ ) అధ్యక్షుడుని సన్మానించిన నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు

నిర్మల్ జిల్లా నవంబర్ 24 అమృత్ తెలంగాణ నిర్మల్ కేంద్రం లోని ఐబీ గెస్ట్ లో నూతనంగా ఎన్నికైన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ( డీసీసీ) అధ్యక్షుడు ఖానాపూర్ ఏమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను నిర్మల్ జిల్లా మాజీ జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చాము అందించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిందిగ కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డిగారు నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమాండ్ అలీగారు, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అహ్మద్ ముక్తార్ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు దశరథ్ రాజేశ్వర్, అడెల్లి రాజేశ్వర్ రావు, ఉట్ల రాజేశ్వర్, ఓలత్రి నారాయణ రెడ్డి, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.


నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడిని సన్మానిస్తున్న మాజీ మంత్రి అలోల ఇంద్రకరణ్ రెడ్డి

## మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### కోరుట్ల పట్టణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 24: మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని వారిని ఉన్నత స్థానంలో నిలువుతా మని రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో కోరుట్ల శాసనసభ్యులు కె. సంజయ్,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ**

మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని



ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**కోరుట్ల శాసనసభ్యులు మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు. అదేవిధంగా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోని ప్రతి మహిళా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

చీరల పంపిణీ కార్యక్రమం ను అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా చూడాలని అలాగే ఈరోజుకు చీరల పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలనీ పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను మరియు ఫోటో ను మొబైల్ ఆప్ లో పొందుపర్చాలని తెలిపారు. తదనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి, డి ఆర్డీవో రఘువరన్,ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపిడివో రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ సమాఖ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు కోరుతూ నవంబర్ 25 న ప్రధానమంత్రికి, పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు.

### సర్వీసులో ఉన్న టీచర్ల రక్షణ కోసం పార్లమెంటులో చట్టం చేయాలి.టిఎస్ యుటిఎఫ్ డిమాండ్.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 24: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ మరియు అన్ని మండలాల కమిటీలు నవంబర్ 25 న ప్రధాన మంత్రికి వినతిపత్రాలు ఇ మెయిల్/ పోస్ట్ ద్వారా పంపనున్నామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు అందజేస్తామన్నరు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్షకోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయులు టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదన్నరు.

డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని టిఎస్ యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## అవినీతిరహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలి.

### రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 24: అవినీతి రహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ లోక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక చైతన్య రథయాత్రలో భాగంగా సోమవారం జగిత్యాల లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన బి ఆర్ ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రెండు కూడా తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావించిన లక్షలాదిమంది యువత తెలంగాణ ఉద్యమంలో పనిచేశారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత యువత ఆశలు అడియాసలు అయ్యాయని విమర్శించారు. భౌగోళిక తెలంగాణ ఏర్పడిందే తప్ప సామాజిక తెలంగాణ ఏర్పడలేదన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి కీలక వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికీ కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, 28 లక్షల మంది యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా కృషి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందని ఆ దిశగా రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. యువతను రాజకీయాల్లోకి ఆహ్వానించడంతోపాటు వారికి ఉపాధి కల్పించే విషయంలో తమ పార్టీ తెలంగాణలోని అన్ని జిల్లాలలో జాబ్ మేలాలను నిర్వహించి పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ఆధ్వర్యంలో యువతకు



ఎక్కువ సీట్లు కేటాయించి అన్ని విధాల ప్రోత్సహిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, చివరికి రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను కూడా ప్రభుత్వ దారి మళ్లించడం అన్యాయమన్నారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడంతో ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు విస్మరించడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలను చైతన్యం చేసి వారిని రాజకీయ అధికారానికి దగ్గర చేయడం కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఎల్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిషబ్ జైన్,హసన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

### వెంటనే అధికారులకు ఆదేశాలు.



కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 24: ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఒక కార్యక్రమానికి హాజరైన అనంతరం, నిర్మాణంలో ఉన్న భవనం వద్ద మెట్లపై ఆశ్రయం పొందుతున్న వృద్ధురాలి దీనస్థితిని గమనించారు. కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన ఆ వృద్ధురాలు, భర్త మరణించాక, పిల్లలు ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ అనాథగా వదిలేశారని, గ్రామంలో ఇల్లు అద్దెకు దొరకక కోరుట్లకు వచ్చి ఆశ్రయం పొందుతున్నానని, దొరికినంత తిని బతుకుతున్నానని, లేదంటే పస్తులు ఉండాల్సి వస్తుందని కన్నీరుమున్నీరైంది. ఎమ్మెల్యే వెంటనే కోరుట్ల

ఆర్డీవో దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, వృద్ధురాలికి న్యాయం చేయాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌కు తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## బీజేపీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి..

సూర్యాపేట :అమృత్ తెలంగాణ: అనేక హామీలతో కేంద్రంలో మూడోసారి ముచ్చటగా అదికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, ప్రదాని మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. ఈ నెల 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100సంవత్సరాల ఆవిర్భావ వేడుక బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రచారజాతలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు యువతకు 2కోట్ల ఉద్యోగాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 77 సంవత్సరాల పెట్టుబడిదారి ఆర్థిక విధానాల వల్ల 83శాతం 5వ తరగతి మాత్రమే చదవుకున్నారని వారికి స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిస్కారం కావాలంటే గ్రామాల్లో నూతన పరిశ్రమలు స్థాపించాలని ఆ పరిశ్రమల్లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా గౌడౌన్స్ ఏర్పాటు చేసి మిర్చి, పత్తి పంటలను ఎక్కువ రోజులు కాపాడుకునే అవకాశం కల్పించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను తుంగలో తోక్కి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి అమలు చేయడాన్ని కార్మికులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇటీవల బిహార్ ఎన్నికల్లో వలసలు పోయిన వారిని బీహార్ ప్రజలు కాదనే ఓటరు జాబితా నుంచి తొలగించి వారికి నచ్చిన వారికి ఓట్లు ఇచ్చి గెలిచిందన్నారు. కార్మికలోకం పెద్ద ఎత్తున కోడ్లపై ఉద్యమిస్తున్నా 8గంటల పని విదానం కాకుండా



10, 12 గంటల పని విధానం తీసుకురావడం, సమ్మె హక్కు లేకుండా చేశాడన్నారు. మోదీ అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100 సంవత్సరాల వేడుక బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సూర్యాపేట : అమృత్ తెలంగాణ: రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో చాలా రోజులుగా ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించుటకు సమయం కేటాయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. వారం రోజుల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి ఫిర్యాదు స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.

కార్మికుల భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ..

భవన, ఇతర నిర్మాణ రంగాలకు చెందిన( అవ్యవస్థీకృత రంగం )కార్మికులు సంక్షేమం కొరకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశం పెట్టిందని అట్టి పథకాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## కోరుట్ల పట్టణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





కోరుట్ల అమృత్ తెలంగాణ నవంబర్ 24: మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కోరుట్ల మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో కోరుట్ల శాసనసభ్యులు కె. సంజయ్,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.







**ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ**

మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

**కోరుట్ల శాసనసభ్యులు మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు. అదేవిధంగా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోని ప్రతి మహిళా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

చీరల పంపిణీ కార్యక్రమం ను అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా చూడాలని అలాగే ఈరోజుకు చీరల పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలనీ పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను మరియు ఫోటో ను మొబైల్ ఆప్ లో పొందుపర్చాలని తెలిపారు. తదనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డి ఆర్డీవో రఘువరన్,ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపిడివో రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ సమాఖ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపి మహిళా మరణానికి కారణమైన ఆటోడ్రైవర్ కు 10 సం" కఠిన కారాగార శిక్ష మరియు రూ 8500/- జరిమాన విధించిన - అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి

19 పదిమంది సాక్షుల వాంగ్మూలం.
మద్యం సేవించి వాహనాల ప్రమాదాలకు కారణమైన వ్యక్తులపై చివరికి శిక్షలు తప్పవు.
కఠినమైన శిక్షలతో నేరాల అదుపు సాధ్యం.
శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.
కేసు వాదించిన పిపి షాహినా సుల్తానా.
నిందితుని వివరాలు.
షేక్ జావిద్ పాషా (28) S/O మౌలానా, ఆటో డ్రైవర్ న్యూ కాలనీ,బోథ్.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ వివరాలలో 24 మార్చ్ 2021 వ రోజున బోథ్ గ్రామస్తులరాలైన బాధితురాలు పవర్ నిర్గుణ సోనాల గ్రామం నందు కూరగాయలు అమ్మి తిరిగి బోథ్ కు వస్తున్న క్రమంలో, సోనాల ఆటో స్టాండ్ నందు మద్యం సేవించి ఉన్న నేరస్థుడు షేక్ జావిద్ పాషా(35) %o/శి% మౌలానా అనే వ్యక్తి ఆటోలో బోథ్ పట్టణానికి చెందిన చంద్రమోహన్, గంగారెడ్డి, అర్చన, అఫ్రోజ్, శ్యామల మరి కొంతమందితో బోథ్ వైపు వస్తున్న క్రమంలో, ఇదివరకే మద్యం సేవించి అజాగ్రత్తతో నిర్లక్ష్యంగా ఆటోని నడుపుతూ టివిటి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ఆటోని ఢీకొట్టగా రెండు ఆటోలు పల్టీలు కొట్టి ఆటోలో ఉన్న ప్రయాణికులకు గాయాలు అయినవి. అందులో ప్రయాణిస్తున్న బాధితురాలు పవర్ నిర్గుణ తీవ్ర గాయాలై, అధిక రక్తస్రావంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో మరణించినది. మిగిలిన వారికి గాయాలు కాగా ఆసుపత్రి నందు చికిత్స చేయడం జరిగింది.

ఈ సంఘటనపై బాధితురాలి కొడుకు పవర్ అరవింద్ ఫిర్యాదు మేరకు బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై రాజు, క్రైమ్ నెంబర్ 31/21, sec 304 -II ,338,337 IPC ల తో కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి సీఐ ఎం నైలు కేసు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది.

ఈ కేసు నందు కోర్టు లైసెన్ అధికారి ఏఎస్ఐ ఏ వెంకటమ్మ, కోర్టు డ్యూటీ అధికారి డి శ్రీనివాస్ 19 మంది సాక్షులను కోర్టు నందు హాజరుపరచగా, పి పి షహీనా సుల్తానా వాదనలు వినిపించి నేరం రుజువు చేయడం జరిగింది.

వాదనలు విన్న అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి సీఎం రాజ్యలక్ష్మి ముద్దాయిని నేరం రుజుపన చేస్తూ ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ 8500/- జరిమానా విధించడం జరిగింది.

కఠినమైన శిక్షలతోనే నేరాలను అదుపు చేయవచ్చని మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజనతెలియజేశారు. ఈ కేసు నందు నిరూపణలో ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

# పెళ్లి వార్తలపై నిత్యా మీనన్ వింత రియాక్షన్



అలా మొదలైంది అంటూ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిత్యా మీనన్ అతి త్వరలో మలయాళ నటుడితో ఏడు అడుగులు నడవబోతుంది. వీరిద్దరు కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరి ప్రేమకు ఇరువైపుల పెద్దల నుండి అంగీకారం లభించింది. దాంతో పెళ్లికి సిద్ధం అయ్యారు అంటూ పుకార్లు పెద్ద ఎత్తున షికారు చేస్తున్నాయి. సోషల్ మీడియాలో మరియు మెయిన్ స్ట్రీమ్ మీడియాల్లో కూడా నిత్యా మీనన్ పెళ్లి గురించి పెద్ద ఎత్తున వార్తలు వచ్చిన నేపథ్యంలో అంతా నిజమే అనుకొని ఏకంగా శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు.. ఆ మలయాళ హీరో ఎవరై ఉంటారా అంటూ గూగుల్ చేస్తున్నారు. నిత్యా మీనన్ పెళ్లి తర్వాత సినిమాలు చేస్తుందా లేదా అనే చర్చ కూడా మొదలు అయ్యింది. ఈ సమయంలో ఆపండ్రోయ్ అంటూ నిత్యా మీనన్ రియాక్షన్ ఇచ్చింది. నాకు తెలియకుండానే నా పెళ్లి చేస్తున్నారా.. మీడియా నిజానిజాలు తెలుసుకుని కథనాలు ప్రసారం చేయాలి. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రచారం చేస్తారా? పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. పెళ్లి గురించి ప్రస్తుతానికి ఎలాంటి ఆలోచన లేదని నిత్యా మీనన్ క్లారిటీ ఇచ్చేసింది. నిప్పు లేనిదే పొగ రాదు అంటారు.. మరి నిత్యా మీనన్ కు ఆ హీరో తో ఎలాంటి వ్యవహారం లేకుంటే ఎందుకు పెళ్లి వరకు పుకార్లు వచ్చాయి అనేది కొందరి అనుమానం. ఆ విషయమై నిత్యా మీనన్ మాత్రం స్పందించలేదు. పెళ్లి వార్తలను కొట్టి పారేసిన ఈ అమ్మడు ప్రస్తుతానికి ప్రేమలో కూడా లేను అన్నట్లుగా పేర్కొంది. తెలుగు తో పాటు తమిళం.. మలయాళంలో కూడా ఒకప్పుడు ఫుల్ బిజీగా ఉన్న నిత్యా ఇప్పుడు మాత్రం కాస్త డల్ అయ్యింది. అందుకే పెళ్లి వార్తలు వచ్చాయని అంటున్నారు. నిత్యా మీనన్ తెలుగు లో భీమ్లా నాయక్ సినిమా చేసింది. ప్రస్తుతానికి ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను ఈమె చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# నిధి ఎక్కడ?.. నభా ఏమైపోయింది?

టాలీవుడ్ తెరకి నిధి అగర్వాల్ .. నభా నటేశ్ ఒకే సమయంలో పరిచయమయ్యారు. నిధి చక్కని కనుముక్కుతీరుతో ఆకట్టుకుంది. 'సవ్యసాచి'లో నిధిని చూసినవాళ్లంతా ఈ మధ్య కాలంలో ఇలాంటి పిల్ల ఇండస్ట్రీకి రాలేదని అనుకున్నారు. దొండ పండులాంటి ఈ పిల్లకి ఢోకా లేదని చెప్పుకున్నారు. ఆ తరువాత చేసిన 'మిస్టర్ మజ్ను' సినిమా కూడా సరిగ్గా ఆడలేదు. అయినా ఏకంగా పూరి సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది. ఇక మరో వైపున 'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన నభా కూడా అటు ఇటు తిరిగి 'ఇస్మార్ట్ శంకర్' ప్రాజెక్టులోకి వచ్చింది. నిధి చూస్తేనేమో సన్నజాజి కి కాస్త ఇటుగా .. సంపెంగకి కాస్త అటుగా అనిపిస్తుంది. ఇక నభా విషయానికి వస్తే చామంతికి .. ముద్దబంతికి అటు ఇటుగా కనిపిస్తుంది. ఇద్దరూ ఈ సినిమాలో అందాలు ఆరబోయడానికి వెనుకాడలేదు .. మొహమాటపడలేదు. ఈ సినిమాలోని మాస్ సాంగ్స్ లో ఈ ఇద్దరూ కలిసి చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ ను నమోదు చేయడంతో ఇక ఈ భామలను పట్టుకోవడం కష్టమే అనుకున్నారు. అవకాశాలన్నీ ఈ అందాల భామల





చుట్టూనే ప్రదక్షిణం చేస్తాయని భావించారు. అయితే ఈ ఇద్దరి భామల్లో నిధి అంత స్పీడ్ చూపించలేదు. కోలీవుడ్ వైపు చూస్తూనే తెలుగులో 'హీరో' అనే ఒక సినిమా చేసింది. ఒక వైపున పవన్ కల్యాణ్ తో చేస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా సెట్స్ పై ఉండగానే ఆమె ఒక కొత్త హీరోతో సినిమా చేయడం ఆమెకే చెల్లింది. ఆ సినిమా ఆమె కెరియర్ కి ఏమైనా హెల్ప్ అయిందా అంటే అదీ లేదు. పోనీ ఈ సినిమా తరువాతైనా మిగతా ప్రాజెక్టులు ఏమైనా లైన్లో పెట్టిందా అంటే అదీ లేదు. ఇంత అందం పెట్టుకుని ఇంటి పట్టున కూర్చోవడం కూడా ఆమెకే చెల్లింది. ఇక నభా విషయానికి వస్తే .. అవకాశాలను ఎంత ఫాస్టుగా అందుకోవచ్చునో చూపించింది. 'డిస్కోరాజా' .. 'సోలో బ్రతుకే సో బెటర్' .. 'అల్లుడు అదుర్స్' .. 'మాస్ట్రో' సినిమాలను చకచకా చేసేస్తూ వెళ్లింది. అయితే ఈ సినిమాలన్నీ ఒక దాని తరువాత ఒకటిగా వచ్చాయి.. పోయాయి. సక్సెస్ లు మాత్రం ఎక్కడో ఏదో తట్టుకుని ఆగిపోయాయి. ఆ తరువాత నుంచి నభాకి కూడా అవకాశాలు లేవు. నిదానమే ప్రధానమన్నట్టుగా ఉన్న నిధి పరిస్థితి .. ఆలస్యం అమృతం విషం అన్నట్టుగా దూకుడుగా వెళ్లిన నభా పరిస్థితి ఒకేలా ఉంది. అందుకే అంటారు.. కొత్త కథానాయికలు వచ్చేలోగా కొంతైనా వెనకేసుకోవాలని!

# నివేదా థామస్ గ్యాప్ తీసుకుందా? లేక వచ్చిందా?

నివేదా థామస్.. ఈ డింపుల్ సుందరి గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. కేరళలో పుట్టిన ఈ అందాల భామ.. మలయాళ చిత్రంతో బాలనటిగా తన కెరీర్ని స్టార్ట్ చేసి ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. న్యాచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కిన జెంటిల్ మేన్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. తొలి సినిమాతోనే తన అందం అభినయం అంతకు మించిన టాలెంట్ తో ప్రేక్షకులను కట్టిపడేసిన నివేదా థామస్.. ఆపై తెలుగులో వరుస అవకాశాలను అందిపుచ్చుకుంది. ఈ క్రమంలోనే నిన్ను కోరి జై లవకుశ 118 బ్రోచేవారెవరురా వంటి హిట్ చిత్రాలను ఖాతాలో వేసుకుంది. మరోవైపు తమిళ మలయాళ భాషల్లోనూ నటించిన నివేదా.. గత కొంత కాలం నుండి చాలా సైలెంట్ గా ఉంటోంది. సోషల్ మీడియాలో తప్పా సినిమాల్లో కనిపించడం లేదు. ఈమె నుండి చివరిగా



వచ్చిన చిత్రం వకీల్ సాబ్ . పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో వచ్చిన కోర్ట్ డ్రామా మూవీ ఇది. బాలీవుడ్ లో అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పింక్ సినిమాకు రీమేక్ గా వకీల్ సాబ్ ను రూపొందించారు. ఇందులో నివేదా థామస్ తో పాటు అంజలి అనన్య నాగళ్ల కీలక పాత్రలను పోషించారు. 2021లో విడుదలైన ఈ చిత్రం సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే ఇందులో వేముల పల్లవిగా నటించిన నివేదా థామస్ కు విమర్శకుల ప్రశంసలు దక్కాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఘాటుగా వడ్డిస్తున్నా టూ లేట్ అమ్మడూ



ఉత్తరాది బ్యూటీ సిద్ధిక శర్మ పరిచయం అవసరం లేదు. నాని – కృష్ణవంశీ కాంబో తెరకెక్కించిన 'పైసా'లో హాటీగా మురిపించింది ఈ బ్యూటీ. నాక్కూడా ప్రకాష్ అంటే ఇష్టం... హీ ఈజ్ స్వీట్ హార్ట్!! అంటూ వచ్చీ రాని తెలుగు మాట్లాడి తెగ కవ్వించిన ఈ బ్యూటీ పైసా ఫ్లాపవ్వడంతో ఐపు లేకుండా పోయింది. టాలీవుడ్ కలలన్నీ మొదటి ప్రయత్నమే ఆవిరైపోవడంతో ఇక ముంబై పలాయనం చిత్తగించింది. అయితే అప్పుడు మిస్సయిన సిద్ధిక సోషల్ మీడియాల్లో మాత్రం ఫ్యాన్స్ కి టచ్ లోనే ఉంది. నిరంతరం ఈ భామ బికినీ బీచ్ ఫోటోలతో టచ్ లోనే ఉంటుంది. అందాల్ని ఆరాంగా తెరనిండుగా పరిచేసేందుకు ఏమాత్రం అభ్యంతరం చెప్పని ఈ ఉత్తరాది భామ లేటెస్ట్ ఫోటో షూట్ యూత్ వాట్సాపుల్లో.. సోషల్ మాధ్యమాల్లో జోరుగా వైరలవుతోంది. తాజాగా సిద్ధిక టాప్ లెస్ ఫోటోలు దుమారం రేపుతున్నాయి. తాజా ఫోటోషూట్ వీక్షించాక.. యూత్ చెలరేగుతోంది. ఏట వాలుగా అందాల వలలు విసురుతోంది! అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉత్తరాది పరిశ్రమలో సిద్ధికకు సరైన ఆఫర్లు లేవు. దీంతో ఇటు దక్షిణాదిపైనే పూర్తిగా దృష్టి సారించింది. జాబీ మ్యూజిక్ ఆల్బమ్ లతో లైమ్ లైట్ లోకి వచ్చి మోడలింగ్ లో బిజీ అయ్యాక అందరు భామల్లానే ఈ బ్యూటీ కూడా టాలీవుడ్ పై గురి పెట్టింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com